నిర్మించి.. వదిలేశారు

కిస్మత్‌పూర్‌లో నిర్మించి వదిలేసిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ భవనం

- 8నెలలుగా నిరుపయోగంగా బండ్లగూడ కార్పొరేషన్ భవనం
- కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా
- ఆవేదన చెందుతున్న ప్రజలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

బండ్లగూడ,అక్టోబర్ 4 : అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు తయారైంది బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిస్థితి. ప్రజలకు మెరుగైన సేవలందించిందుకు కోట్లు వెచ్చించి నిర్మించిన భవనం పూర్తి అయి 8నెలలు కావస్తున్నా ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు. ఎమ్మెల్యే స్థానిక మేయర్ మధ్య సమన్వయం కోరవడడంతోనే ఈ భవనం ప్రారంభోత్సవం వాయిదా పడుతుందని పలువురు విమర్శిస్తున్నారు. రాజేంద్రనగర్ నియోజక వర్గం గండిపేట మండలం పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను నాడు ఐదు గ్రామ పంచాయతీలతో కలిపి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేశారు. హిమాయత్‌సాగర్ వార్డు కార్యాలంలో కార్పొరేషన్ సేవలను ప్రారంభించారు. కార్పొరేషన్‌గా ఏర్పాడిన కొత్తలో బండ్లగూడ జాగీర్ పంచయతీ కార్యాలయం కార్పొరేషన్ కార్యాలయంగా ఉండేది. అక్కడి నుంచి హిమయాత్ సాగర్ గ్రామానికి తరలించి అక్కడ కార్పొరేషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలకు వివిధ పనుల నిమిత్తం కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లాలంటే రవాణా సౌకర్యం లేక పోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. ప్రజల విన్నపం మేరకు నాటి ప్రజాప్రతినిధులు, అధికారులు కిస్మత్‌పూర్ గ్రామంలో మున్సిపల్ కార్పొరేషన్ భవనం ఏర్పాటు చేసేందుకు తీర్మానం చేసి భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

2.7 ఎకరాల స్థలం కేటాయింపు..

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ గ్రామంలో మున్సిపల్ భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం 2.7 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఇందులో భవనం నిర్మాణం 2022 సంవత్సరంలో రూ.7.73 కోట్ల అంచనా వ్యయంతో అధికారులు నిర్మాణం చేపట్టారు. 2024 ఫిబ్రవరి నాటికి భవన నిర్మాణం అన్ని హంగులతో పూర్తి చేశారు. నిర్మాణం పూర్తి అయ్యే సరికి సుమారుగా రూ.12 కోట్లు వరకు ఖర్చు అయ్యిందని అధికారులు తెలిపారు. పూర్తి అయి 8 నెలలు గడుస్తున్నా ప్రారంభించక పోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రారంభోత్సవం ప్రశ్నార్థకమేనా..?

ప్రజల సౌకర్యార్థం నిర్మించిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ భవన ప్రారంభోత్సవం ఎన్నాండ్లకు చేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అన్ని వసతులు పూర్తి అయినా ప్రారంభం చేయడానికి అధికారులు ముందుకు రాకపోవడం ఎంతవరకు సమంజసంమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రంగారెడ్డిజిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని భవనాన్ని ప్రారంభిచాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తక్షణమే ప్రారంభించాలి

రాజకీయాలు పక్కనపెట్టి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ భవనాన్ని తక్షణమే ప్రారంభించాలి. నిర్మాణం పూర్తి అయినప్పటికీ ప్రారంభించకుండా కాలయాపన చేయడం దారుణం. స్థానికులకు మేలు జరిగే పనిని వాయిదా వేయడం సిగ్గుచేటు. ప్రస్తుతం ఉన్న కార్యాలయం దూరంగా ఉండటంతో అవస్తలు పడుతున్నాం. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని తక్షణమే కార్పొరేషన్ భవనాన్ని ప్రారంభించాలి.

– సుమలత, బండ్లగూడ జాగీర్

లక్ష్మీనరసింహనగర్‌లో డిజిటల్ సర్వే

యూసుఫ్‌గూడ ఎల్ఎన్ నగర్‌లో డిజిటల్ కార్డు సర్వే చేస్తున్న అధికారులు

జూబ్లీహిల్స్,అక్టోబర్ 4 : యూసుఫ్‌గూడ డివిజన్ లక్ష్మీనరసింహనగర్‌లో శుక్రవారం కుటుంబ గుర్తింపు సర్వే ప్రారంభమైంది. ఒకే డిజిటల్ కార్డులో ఒక కుటుంబానికి సంబంధించిన అన్ని వివరాలు పొందుపరిచేందుకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సర్వే చేపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వన్ స్టేట్.. వన్ కార్డు విధానంతో సంక్షేమ పథకాలతో పాటు హెల్త్ ప్రొఫైల్ అందుబాటులోకి తేనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ అధికారులు యూసుఫ్‌గూడ ఎల్ఎన్ నగర్‌లో సర్వేకు శ్రీకారం చుట్టారు. ఇంటింటికీ వెళ్లి ఒక కుటుంబంలో ఉన్న సభ్యులు, వారి ఆధార్ కార్డుతో పూర్తి వివరాలు నమోదు చేస్తున్నారు. డీసీసీ జాకియా సుల్తానా ఆధ్వర్యంలో యూసీడీ డీపీఓ వెంకట కిషన్‌రావు, ఏఎంసీ బాల్‌రాజ్ పాల్గొన్నారు.

మానసిక రుగ్మతల నుంచి బయట పడేందుకు ఎన్నో మార్గాలు

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు, వైద్యులు

ఎర్రగడ్డ, అక్టోబర్ 4: మానసిక ఆరోగ్య సమస్యలతో బాధ పడేవారికి విముక్తి కల్గించటానికి మార్గాలు ఎన్నో ఉన్నాయని ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్రకుమార్ అన్నారు. 'ప్రపంచ మానసిక ఆరోగ్య అవగాహన వారోత్సవాల' ప్రారంభ సదస్సును ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయంలో శుక్రవారం నిర్వహించారు. దవాఖాన ఆడిటోరియంలో జరిగిన ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. సమస్య ఉన్న వాళ్లను కుటుంబ సభ్యులు ఎంతో ఆప్యాయంగా చూసుకోవాలని వివరించారు. ఈ నెల 10వ తేదీ వరకు ఈ వారోత్సవాలు కొనసాగుతాయని అన్నారు. అనంతరం వారోత్సవాల బ్రోచర్లను ఆవిష్కరించారు. సూపరింటెండెంట్ అనిత, వైద్యులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సూపరింటెండెంట్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

ఖైరతాబాద్, అక్టోబర్ 4 : వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్‌పై చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో సచివాలయంలో ఎక్సైజ్ మఖ్యకార్యదర్శి ఎస్ఎం రిజ్వీకి వినతి పత్రం అందజేశారు. బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్ మాట్లాడుతూ విధులకు హాజరు కాకుండా రిజిస్టర్, ఫైళ్లను ఇంటి వద్దకే తెప్పించుకొని సంతకాలు చేస్తూ జీతం తీసుకుంటున్నాడని ఆరోపించారు. వెంటనే అతనిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలన్నారు. బడేసాబ్, రాఘవేందర్‌గౌడ్, రాజు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదు

మాజీ మంత్రి సర్దీయ ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి

బండ్లగూడ,అక్టోబర్ 4 : ఇంద్రారెడ్డి కొడుకుగా చేబుతున్నా నేటి ప్రభుత్వంలోని పెద్దలు, నాయకులు ప్రజలను ఎంత బెదిరించాలని చూస్తే వారికి అంత కంటే రెట్టింపు స్థాయిలో అండగా నిలిచి ఎదుర్కొంటామని ఇంద్రారెడ్డి తనయుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి పటోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ మంత్రి ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దర్గా ఖలీజ్‌ఖాన్‌లో బీజేఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు అధ్యక్షతన ఇంద్రారెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి కార్తీక్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ నావాబ్ ముంతాజ్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు రాఘు యాదవ్, నరేందర్, బీజేఆర్ యూత్ అధ్యక్షుడు జైరాజ్, రాజు. డిన్ను, దుర్గేశ్ పాల్గొన్నారు.

శంషాబాద్ రూరల్ : సర్దీయ మాజీ మంత్రి ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివని బీఆర్ఎస్ రాష్ట్ర కార్తీక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ మంత్రి ఇంద్రారెడ్డి జయంతి సందనర్భంగా శంషాబాద్ మండలంలోని పాలమాకుల గ్రామంలోని ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జయమ్మశ్రీనివాస్, మురళీధర్‌రెడ్డి, ఉ మ్మడి రంగారెడ్డి డీసీసీబీ డైరక్టర్ బుర్కుంట సతీశ్, మోహన్‌రావు, చక్రధర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజేందర్, హన్ముంతు, కొమ్మగోపాల్ శ్రీశై లం, మహేశ్‌యాదవ్, భాస్కర్, రమేశ్, బి. రాజు, జంగరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఇంద్రారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు కార్తీక్‌రెడ్డి తదితరులు

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

బండ్లగూడ, అక్టోబర్ 4 : కాలనీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ పరిధిలోని పద్మశ్రీహిల్స్, డాక్టర్స్ కాలనీ, నర్సారెడ్డి కాలనీలలో డ్రైనేజీ, మంచినీటి పైపులైన్లు, సీసీ రోడ్డు లేక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే అభివృద్ధి పనులను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నాయకుడు పాపయ్యయాదవ్, కాలనీల అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, ఠాకూర్, మస్తాన్, సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న వివిధ కాలనీ వాసులు

పెద్దతూప్ర తండాలో జరుగుతున్న డిజిటల్ సర్వేను పరిశీలిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తదితరులు

సంక్షేమ పథకాల అమలుకే డిజిటల్ సర్వే..

శంషాబాద్ రూరల్ : అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకోసమే డిజిటల్ సర్వే చేపడుతున్నట్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర తండాలో జరుగుతున్న ఇంటింటి డిజిటల్ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి పైలట్ ప్రాజెక్టు కింద పెద్దతూప్ర తండాను ఎంపిక చేసిన్నట్లు తెలిపారు. డిజిటల్ కార్డుల ద్వారా కుటుంబ సభ్యులకు పథకాల అమలు సులభమవుని తెలిపారు. దీంతో సాధ్యాసాధ్యాలను పరిశీలించి డిజిటల్ కార్డులను రాష్ట్రమంతా విస్తరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తన్నీరాజు, మాజీ ఎంపీపీ జయమ్మ,శంషాబాద్ తాసీల్దార్ రవీందర్‌దత్తు, ఎంపీడీవో మున్ని, ఎంపీవో ఉష, నాయకులు చంద్రారెడ్డి, నీరటి రాజుముదిరాజ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతున్న ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ అవినాశ్, సభ్యులు

మణికొండ, అక్టోబర్ 4: దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వెంటనే పరిష్కరించాలని మణికొండ మున్సిపాలిటీ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ అవినాశ్ అన్నారు. ఈ మేరకు ఫెడరేషన్ సభ్యులతో కలిసి 5వ వార్డు కౌన్సిలర్ ముత్యాలు, డీఈ శివ సాయి, ఏఈ సంజయ్‌లను కలిసి సమస్యలను వివరించి వినతిప్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మణికొండలోని సాయిరాంనగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య అధికంగా ఉందన్నారు. రోడ్లపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీతో అవస్తలు పడుతున్నామన్నారు. దీంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది స్థానికులు అనేక రోగాల బారిన పడుతున్నారన్నారు. దీనికి స్పందించిన వారు త్వరలోనే సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారన్నారు.

బడ్జెట్ పాఠశాలల కోసం శిక్షణ తరగతులు నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎన్‌రెడ్డి

హిమాయత్‌నగర్, అక్టోబర్ 4 : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బడ్జెట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.అనిల్‌కుమార్, కోశాధికారి కె.శ్రీకాంత్‌రెడ్డి కోరారు. శుక్రవారం రాష్ట్ర ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ జి. రమేశ్‌తో సమావేశమై పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని జిల్లాల్లో (డీసీఈబీ) ప్రకారం 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఒకే కామన్ ఫీజు విధానం ఉండాలన్నారు. ప్రభుత్వం ముద్రించిన ప్రశ్నాపత్రాలను స్కూల్స్‌లో ఉపయోగించాలని అధికారులు, డీఈవోలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఇందుకు డైరెక్టర్ రమేశ్ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని చెప్పారు. ట్రస్మా గౌరవ అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి,అధికార ప్రతినిధి చింతల రామచందర్, నేతలు పాల్గొన్నారు.

ముందుగా ఏపీలో వర్గీకరణ చేయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

ఖైరతాబాద్, అక్టోబర్ 4 : ఏపీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమికి మద్దతునిచ్చి మాదిగల ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ముందుగా ఆ రాష్ట్రంలో వర్గీకరణ డిమాండ్ చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆగస్టులో వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో పలు ప్రభుత్వాలు తమ రాష్ట్రాల్లో అమలు చేసేందుకు నిర్ణయించిందని, కాని ఏపీలో మందకృష్ణ ఎన్డీఏ కూటమికి మద్దతునిచ్చినా ఇంత వరకు ఆ ప్రక్రియ ప్రారంభించలేదన్నారు. వరప్రసాద్, రాపోలు రాము లు, మల్లికార్జున్, నరసింహారావు, బోరెల్లి సురేశ్, బొ మ్మర సమ్మన్న, రాజు, మహేశ్, నరేశ్, గణేశ్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర కాలనీలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన

దేవాలయాల్లో మానసిక ప్రశాంతత, దైవ చింతన లభిస్తాయని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో నూతన గాయత్రీ దేవీ ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం గాయత్రీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై దేవాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను సన్మానించారు.

– మణికొండ, అక్టోబర్ 4

బోరబండ బస్ టెర్మినల్ పరిసరాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తున్న సిబ్బంది

మూటలే సర్దుకుంటున్న వ్యాపారులు

ఎర్రగడ్డ, అక్టోబర్ 4: బోరబండ బస్ టెర్మినల్‌కు ఒక్కసారిగా వందలాది మంది పోలీసులు, బల్దియా సిబ్బంది చేరుకున్నారు. టెర్మినల్ పరిసరాల్లోని ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు కోసం వారంతా రంగంలోకి దిగారని స్థానికులకు అర్థమైంది. చిరు వ్యాపారులు తమకు చెందిన చిన్న చిన్న డబ్బాలు, తోపుడు బండ్లను ఓ పక్క స్వచ్ఛందంగా అక్కడి నుంచి తరలిస్తుండగా బల్దియా సిబ్బంది విరుచుకుపడ్డారు. ముందస్తు హెచ్చరికలు లేకుండా హఠాత్తుగా వచ్చి విరుచుకు పడితే ఎట్లా అంటూ ప్రశ్నిస్తున్న వ్యాపారులను అటు పోలీసులు, ఇటు బల్దియా సిబ్బంది పట్టించుకోలేదు. పై నుంచి ఆదేశాలు వచ్చినయ్.. ఎట్టి పరిస్థితిలో ఫుట్‌పాత్‌లను ఖాళీ చేయాల్సిందేనంటూ చిరు వ్యాపారులకు హుకుం జారీ చేశారు.

సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు..

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు ప్రారంభం కాగానే చిరు వ్యాపారులు తమకు చెందిన సరుకులను తరలిస్తుండగా .. మరో పక్క బల్దియా సిబ్బంది తాము వచ్చిన పనిని కొనసాగిస్తూ పోయారు. ఆగ్రహం చెందిన కొందరు వ్యాపారులు సీఎం రేవంత్‌రెడ్డి సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నినాదాలు చేస్తున్న రమేశ్‌యాదవ్, వంశీ యాదవ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని ఎస్సార్ నగర్ ఠాణాకు తరలించారు. పోలీసు బందోబస్తును ఎస్సార్‌నగర్ ఏసీపీ వెంకటరమణ, బోరబండ ఠాణా ఎస్ హెచ్ఓ ఎస్వీ శేఖర్‌లు పర్యవేక్షించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

జలమండలి కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మణికొండ, అక్టోబర్ 4: మణికొండ మున్సిపాలిటీలో నెలకొన్న మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని డాలర్ హిల్స్ కాలనీ, ఖిజ్రా కాలనీల్లో ప్రజాభిప్రాయం సేకరించారు. బూస్టర్ నిర్మించడం అట్టీ బూస్టర్ ట్రాన్స్‌ఫార్మర్ లేదని ఈ విషయమై వాటర్ వర్క్స్ 18వ డివిజన్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో లిఖితపూర్వంగా వినతిపత్రం, ప్రజాభిప్రాయాల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాలర్ హిల్స్ కాలనీ, ఖిజ్రా కాలనీలు ఎత్తైన ప్రాంతాల్లో ఉండడంతో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదన్నారు. దీనికి అధికారులు సానుకూలంగా స్పందించారని త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కార్యనిర్వాహక అధ్యక్షులు కుంభగాళ్ల ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, మహ్మద్ కలీం, షేక్ ఆరీఫ్, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, జైరాం, టైగర్ రేఖ, అశ్వక్ ఆలీ, ఈదులకంటి మహేశ్, కృపాకర్ పాల్గొన్నారు.

సంఘటితంగా ఉండి బీసీని ముఖ్యమంత్రి చేసుకోవాలి

ఖైరతాబాద్, అక్టోబర్ 4 : రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఆ వర్గాలన్నీ సంఘటితం కావాలని తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు నరహరి అన్నారు. లక్డీకాకపూల్‌లోని హోటల్ సెంట్రల్ కోర్ట్‌లో 'బీసీలకు రాజ్యాధికార రాజకీయ సమాలోచన' అనే అంశంపై జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. 75 సంవత్సరాలుగా బీసీలను అన్ని పార్టీలు మోసం చేస్తూనే ఉన్నాయన్నారు. టికెట్ల కేటాయింపు మొదలు మంత్రి పదవులు ఇవ్వడంలో బీసీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం సమగ్ర కులగణన, 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనన్నారు. కేవలం బీసీల గణన చేసి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే రిజర్వేషన్లు పెంచాలన్నారు. జిల్లాల్లో బీసీ కులాల రాజకీయ చైతన్య సదస్సులనిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాండుయాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు, ఎంబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వీరన్న, హరిత్ రూడ, జగదీశ్‌యాదవ్, సంధ్యారాణి, అరుణ్ కమార్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

క్రీడలతో మంచి భవిష్యత్

జూబ్లీహిల్స్, అక్టోబర్4 : క్రీడలతో మంచి భవిష్యత్ ఉంటుందని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని ఎస్పీఆర్ హిల్స్ మైదానంలో రహ్మత్ నగర్ హైస్కూల్ విద్యార్థులకు కరాటే మాస్టర్ షేక్ నవాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రంజీ మాజీ ప్లేయర్ బి.రాజగోపాల్, మహ్మద్ ఆదిల్ ఇనాయత్ ఉల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగంలో యువతకు ప్రోత్సాహం

సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

ఖైరతాబాద్, అక్టోబర్ 4 : పారిశ్రామిక రంగంలో బలహీనవర్గాల యువతకు ప్రోత్సాహం అందిస్తామని యాదవ్ చాంబర్ ఆఫ్ కామర్స్ స్టార్టప్ వ్యవస్థాపక అధ్యక్షుడు పోలం విజయ్‌కుమార్ యాదవ్ తెలిపారు. యాదవ్ చాంబర్ ఆఫ్ కామర్స్ స్టార్టప్ ఆవిర్భావం సందర్భంగా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. పరిశ్రమల స్థాపన, అంత్రప్రిన్యూర్‌షిప్‌లో సరైన అవగాహన లేక యువత ఆ రంగంలో రాణించలేకపోతున్నారని, స్టార్టప్‌లను ప్రోత్సహించడం, మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు తగిన నైపుణ్యాభివృద్ధి చేసి ఆర్థికంగా చేయూతనందిస్తే రాణిస్తారన్నారు. తెలంగాణ ప్రభుత్వం టీఎస్ ఐఈసీ ద్వారా లీజ్ విధానాన్ని తీసుకువచ్చిందని, పరిశ్రమలు పెట్టుకోవాలంటే సబ్సిడీలో రుణాలు అందజేస్తుందన్నారు. యాదవ్ చాంబర్ ఆఫ్ కామర్స్ స్టార్టప్ ఉపాధ్యక్షులు డాక్టర్ ప్రకాశ్ యాదవ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సంగీత, అధికారులు

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 4: అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అత్తాపూర్ కార్పొరేటర్ మోండ్ర సంగీత అధికారులకు సూచించారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని సిరిమల్లె నగర్ కాలనీలో ఐదు లక్షలతో సీసీ రోడ్డు పనులు, జలాల్‌బాబానగర్‌లో రూ.11 లక్షలతో అభివృద్ధి పనులను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జీహెచ్ఎంసీ ఏఈ నర్సింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, బీజేపీ నాయకులు బీట్కూరి సిద్ధేశ్వర్, ఎల్.వెంకటేశ్, ప్రజలు పాల్గొన్నారు.

పేద మహిళ